అనునిత్యం జనపక్షం www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల

కుమురం భీం-ఆసిఫాబాద్

1

మంగళవారం 28 మార్చి 2023

విద్యార్థులకు రక్త పరీక్షలు

బెజ్జూరు : మండలంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో సోమవారం ఐటీడీఏ సూపర్‌వైజర్ అరుణ ఆధ్వర్యంలో విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించారు. హెచ్‌పీ హిమోగ్లోబిన్ రక్త పరీక్షలను వైద్య బృందంతో నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. హిమోగ్లోబిన్ శాతం పెరగడానికి, రక్తహీనతను అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా జావీద్, ఆర్‌బీఎస్‌కె ఏఎన్ఎం శిరీష, ఫార్మసిస్టు అనూష, ఎస్ఓ అరుణ,ఉపాధ్యాయులు మంగ, శ్రీలత, స్టాఫ్ నర్సు పుష్పలత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



ప్రతి గర్భిణీ ప్రభుత్వాస్పత్రిలో ప్రసవించాలి

నవతెలంగాణ-కోటపల్లి

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని డిఎంహెచ్ఓ డాక్టర్ సుబ్బరాయుడు సూచించారు. చెన్నూర్ మండలం అంగ్రాజ్‌పల్లి గ్రామ పిహెచ్‌సిలో సోమవారం ఎంఎల్‌హెచ్‌సి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లలో రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రతి బుధ, శనివారాల్లో చిన్నారులకు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలని పేర్కొన్నారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓఎంసిహెచ్ డాక్టర్ నీరజ, టివి ప్రోగ్రాం అధికారి ఫాయజీఖాన్, పిహెచ్‌సి వైద్యులు ముస్తఫా, హెచ్ఈఓ జగదీష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉమ్రిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-తలమడుగు

బీఆర్ఎస్ మూడు రోజుల నుండి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తున్నారు. సోమవారం ఉమ్రి గ్రామంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో ఆత్మీక సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలను దేశంలో ఎవరూ నమ్మలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేసి మూడవసారి కూడా అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, సొసైటీ డైరెక్టర్ వనమాల, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లలిత, సర్పంచులు ఆనంద్, రాంబాయి, సుభాష్, గోవింద్, మండల కన్వీనర్ తోట వెంకటేష్, అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, ఝరి సొసైటీ చైర్మన్ ఎల్మా శ్రీనివాసరెడ్డి, మాధవరావు, ఆశన్న యాదవ్, రామయ్య, జీవన్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - కాసిపేట

దేవాపూర్ మేజర్ పంచాయతీలోని జిల్లా పరిషత్, గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన ఇంపాక్ట్‌లో శిక్షణ పొందిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు మద్దినేని అర్జున్ విద్యార్థులు పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించేందుకు ఎలా చదవాలో మెలకువలు నేర్పించారు. జీవితంలో విద్యార్థులు ఎన్ని ఒడిదుడుకులైన తట్టుకొని ఎలా జీవించాలో, సమాజానికి కుటుంబానికి ఎలా పేరు తేవాలో పలు ఉదాహరణలతో వివరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాయక్ సేవా సంఘం రాష్ట్ర నాయకుడు తత్ర భీంరావు ప్యాడులు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, ప్రధాన సలహాదారు మద్దినేని చిన్న భీమయ్య, సభ్యుడు మోహన్, విద్యా కమిటీ అధ్యక్షుడు కుర్సింగ నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-భీమిని

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఎంపీపీ రాజేశ్వరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పోషణ పక్షం వారోత్సవాలు నిర్వహించారు. దీనికి ఎంపీపీ హాజరై మాట్లాడారు. అధిక పోషణ విలువలు గల తృణధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండవచ్చని తెలిపారు. ముఖ్యంగా పెసర్లు, శనగలు, జొన్నలు, సజ్జలు, రాగులు, వేరుశనగలు మొలకెత్తిన వాటిని తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ తృణధాన్యాలు, మొలకెత్తిన గింజలు తినడం వల్ల చాలా పోషకాలు అందుతాయని తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు, బెల్లం, మొలకెత్తిన విత్తనాలలో ప్రోటీన్స్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్, విటమిన్స్ ఉంటాయని పేర్కొన్నారు. వీటిని తినడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరిగి చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందన్నారు. గుండె నొప్పి సమస్యలు కూడా తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాండూర్ : ఎదిగే పిల్లల ఆరోగ్యం పట్ల పోషకులు శ్రద్ధ వహించాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య తెలిపారు. సోమవారం పోషన్ పక్వాడలో భాగంగా బెల్లంపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. ఎదిగే పిల్లలు రక్తహీనతకు గురికాకుండా పోషకులు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలని తెలిపారు. పోషక విలువలు గల చిరుధాన్యాలు, ఆకుకూరల పోషక విలువల ఆవశ్యకత గురించి వివరించారు. సెక్టోరల్ అధికారి పద్మజ మాట్లాడుతూ పరీక్షల సమయంలో పిల్లలకు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలని తెలిపారు. కస్తూర్బా గురుకులాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ హేమసత్య, బెల్లంపల్లి సిడిపిఓ ఉమాదేవి, మంచిర్యాల సిడిపిఓ స్వరూప, పద్మజ, కేజీబీవీ ప్రిన్సిపాల్ వాణిణి, పోషణ అభియాన్ టీం రజిత, శ్యామల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, సృజన, ప్రభావతి పాల్గొన్నారు.

రాంచరణ్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్‌లో మెగా హీరో రామ్‌చరణ్ బర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాంచరణ్ అభిమానుల ఆధ్వర్యంలో పట్టణంలోని కేఆర్కే కాలనీలోని వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామ్‌చరణ్ అభిమానులు ధీరజ్, విక్కీ, నరేష్, స్వామి, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అనిల్, కార్తీక్, వినయ్, రాకేష్ అజాద్ పాల్గొన్నారు

నమోదులో ఆలస్యం..చికిత్సలో జాప్యం..!

- ఆధార్ వివరాల అనుసంధానంలో అలసత్వం
- రిమ్స్ ఓపీ వద్ద గంటల తరబడి నిరీక్షణ
- మధ్యాహ్నం 12గంటలకే ముగుస్తున్న సమయం
- నిరుత్సాహంతో ఇంటిదారి పడుతున్న రోగులు

ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త సాఫ్ట్‌వేర్ విధానం రోగులకు అవస్థలు తెచ్చి పెడుతోంది. ఆస్పత్రికి వచ్చే రోగుల వివరాలను ఆధార్‌తో అనుసంధాన ప్రక్రియ ఆలస్యానికి దారితీస్తోంది. ఫలితంగా రిమ్స్ బయటి రోగుల విభాగం(ఓపీ) వద్ద వివిధ వ్యాధులతో వచ్చిన జనాలు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ప్రత్యేకంగా కంప్యూటర్ ఆపరేటర్లను నియమించకపోవడం, పేషంట్‌కేర్‌లతో ఈ విభాగంలో పనిచేయించడం కారణంగా ఆధార్ నమోదులో ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఫలితంగా రోజు ఓపీకి వచ్చే వందలాది మంది జనాలు చీటీ కోసం వేచిచూడాల్సి వస్తోంది. ఈ క్రమంలో జ్వర తీవ్రత అధికంగా ఉన్న వారు, గర్భిణులు, ఇతరాత్ర వ్యాధులు కలిగిన జనాలు ఇబ్బందులకు గురవుతున్నారు. తాజాగా జ్వరంతో బాధపడుతున్న ఓ విద్యార్థి గంటల పాటు వరుసలో నిల్చోలేక అక్కడే సొమ్మసిల్లి పడిపోవడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. గర్భిణులకు ఇదే పరిస్థితి ఎదురవుతుండటంతో జనాలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొందరు వైద్యులకు చూపించుకోకుండానే నిరుత్సాహంతో ఇంటిదారి పడుతున్నట్లు చెబుతున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగుల వివరాలను ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో పొందుపర్చాలని భావించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఓపీ విభాగానికి వచ్చే రోగుల ఆధార్ నెంబర్లను ఈ సాఫ్ట్‌వేర్‌లో అనుసంధానం చేయాలని సూచించింది. దీంతో రిమ్స్ ఓపీలో చికిత్స తీసుకోవాలంటే తప్పనిసరిగా అక్కడి ఓపీ విభాగంలో రోగుల ఆధార్ నమోదు చేయించాల్సి ఉంటుంది. ఈ విధానంలో భాగంగా రాష్ట్రంలో ఎక్కడ వైద్యం చేయించుకున్నా సంబంధిత రోగి వివరాలు ఐడీ నెంబర్ నమోదు చేయగానే సాఫ్ట్‌వేర్‌లో ప్రత్యక్ష మవుతాయి. దీంతో కొన్ని రోజుల క్రితం నుంచి రిమ్స్ వైద్యానికి ఆధార్ తప్పనిసరిగా మారింది. ఈ విధానమే ప్రస్తుతం సమస్యగా మారుతోంది. ప్రస్తుతం రిమ్స్ ఆస్పత్రికి వివిధ వ్యాధులతో బాధపడుతూ రోజూ వెయ్యి నుంచి 1500మంది వరకు వస్తుంటారు. ఇది వరకు అక్కడి ఓపీ విభాగంలో చీటీ రాయించుకొని సంబంధిత వైద్యుడి వద్దకు వెళ్లి చూపించుకునేవారు. కానీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానంలో భాగంగా ప్రస్తుతం ఆధార్ నెంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుంది. దీంతో ఓపీ విభాగంలో కంప్యూటర్ ఆపరేటర్లను కాకుండా రికార్డు అసిస్టెంట్లు, పేషెంట్‌కేర్ సిబ్బందిని పెట్టి ఈ ప్రక్రియ చేపడుతున్నారు. దీంతో వివరాల నమోదులో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఫలితంగా అనేక మంది రోగులు ఈ విభాగం వద్ద గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. నిలబడే ఓపిక లేని వారు అక్కడి వరండాల్లో కూర్చొని తమ వంతు కోసం ఎదురుచూస్తున్నారు.

మధ్యాహ్నం 12గంటలకే సమయం ముగింపు

రిమ్స్ ఓపీ విభాగం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మాత్రమే





పనిచేస్తుంది. ఆయా విభాగాల్లో వైద్యులు సైతం ఇదే సమయం వరకు ఉంటారు. కానీ కొత్త విధానంలో భాగంగా ఆధార్ నెంబర్ల అనుసంధానం చేయడంలో ఆలస్యం జరుగుతుండటం..ఓపీ విభాగంలో ఉండే సిబ్బంది సైతం ఉదయం 10గంటల వరకు విధులకు వస్తుండటంతో ఆలస్యం జరుగుతోంది. కొందరికి మాత్రమే 12గంటల లోపు చీటీలు అందుతున్నాయి. వందలాది మంది రోగులకు ఓపీ చీటీలు అందడం ఆలస్యం అవుతుండటంతో వైద్యులకు చూపించుకోకుండానే ఇంటిదారి పడుతున్నారు. తాజాగా పరీక్షల కోసం వచ్చిన ఓ గర్భిణీ సమయం మించిపోవడంతో గత్యంతరం లేక వైద్యులకు చూపించకుండానే ఇంటిదారి పట్టినట్లు అక్కడి వారు చెబుతున్నారు. ఎక్కువ సమయం పాటు వరుసలో నిల్చొని ఉండటంతో కళ్లుతిరిగి పడిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతనం బాగానే ఉన్నప్పటికీ ఇందుకు అవసరమైన సిబ్బందిని నియమించకపోవడం కారణంగా అనేక మంది పేదలు సర్కారు వైద్యానికి దూరం కావాల్సి వస్తోంది.

సిబ్బంది నియామకంపై దృష్టిసారిస్తాం : జైసింగ్‌రాథోడ్, రిమ్స్ డైరెక్టర్

ప్రభుత్వం రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో రోగి ఆధార్ వివరాలను తప్పసరిగా నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ విధానం కొత్తది కావడంతో కొంత ఆలస్యం జరుగుతోంది. అక్కడ సిబ్బంది నియామకంపై దృష్టిసారిస్తాం. రానున్న రోజుల్లో ఆయా విభాగాల్లో కంప్యూటర్లను ఏర్పాటుచేసి అక్కడే ఓపీ వివరాలు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటాం.



అనుమతి లేకుండా హైవేకు మొరం తరలింపు

- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ -ముథోల్

బోధన్-భైంసా నేషనల్ హైవే రోడ్డు పనులకు అనుమతి లేకుండా మొరం తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం బోధన్-భైంసా -161 రహదారి నిర్మాణానికి రూ.644.48కోట్లు మంజూరు చేసింది. ఈ రోడ్డు పనులు బాసర, ముథోల్, భైంసా వరకు ఇటీవల ప్రారంభమయ్యాయి. మొరం కోసం ముథోల్ శివారులో 424 సర్వే నెంబరులో అనుమతి ఇవ్వాలని తహసీల్దార్‌కు రోడ్డు పనులు చేపట్టిన కన్‌స్ట్రక్షన్ కంపెనీ మేనేజింగ్ పార్ట్నర్ దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో ఈ సర్వే నెంబర్‌లో 4ఎకరాల14గుంటలు మొరం తీయడానికి అనువుగా ఉందని ఆర్ఐ గుర్తించారు. వెంటనే గతనెల ఫిబ్రవరి 28న మైనింగ్ అధికారులకు తహసీల్దార్ ప్రతిపాదనలు పంపారు. అయితే అనుమతి మాత్రం మైనింగ్ శాఖలో పెండింగ్‌లో ఉంది. రోడ్డు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కొన్ని రోజులుగా ఇదే భూమి నుండి అక్రమంగా భారీ టిప్పర్ల ద్వారా మొరం ప్రతినిత్యం రోడ్డుకు తరలిస్తున్నారు. ఈ మొరం బాసర, ముథోల్, భైంసా వరకు కొనసాగుతున్న ఇరువైపులా రోడ్డు వెడల్పు పనులకు ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పాడుతున్నా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై జిల్లా మైనింగ్ ఏడీ క్రాంతికుమార్‌ను వివరణ కోరగా మొరం తీయడానికి అనుమతి ఇవ్వలేదని తెలిపారు. అనుమతి పెండింగ్‌లో ఉందని చెప్పారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పేరొన్నారు.



కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం-1998 సవరించాలి

- రూ.15 వేలకు తగ్గకుండా పెన్షన్ పెంచాలి
- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ డిమాండ్



నవతెలంగాణ-జైపూర్

1998లో ప్రవేశపెట్టిన కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం సవరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. ప్రధాన మంత్రి మోడీ పార్లమెంట్ నియోజకవర్గం వారణాసిలో సోమవారం బొగ్గు విశ్రాంత కార్మికుల పెన్షన్ పెంచాలని చేపట్టిన ధర్నాకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్‌లో సంఘీభావ దీక్ష చేపట్టింది. కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం ద్వారా చెల్లిస్తున్న పెన్షన్ రూ.15 వేలకు తగ్గకుండా పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి పెన్షన్ స్కీం పథకం సమీక్షించడంతో పాటు అప్పటి పరిస్థితులకు అనుగుణంగా సవరించాలన్న నిబంధనను అమలు చేయాలని కోరారు. రూ.350 నుండి రూ.1000 పెన్షన్ పొందుతున్న ఎంతో మంది కార్మికులు, వితంతువులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, అనారోగ్య పరిస్థితుల్లో అతి తక్కువ పెన్షన్‌తో ఆర్థిక, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్ నియోజకవర్గంలో బొగ్గు విశ్రాంత పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ధర్నాకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అళవందార్ వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి బూపెల్లి బానయ్య, సభ్యులు బంగారి రాజయ్య, బీరయ్య, సుద్దాల లక్ష్మినారాయణ, జీవీ రాజిరెడ్డి, మేకల మధునయ్య, రామరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ శ్రేణుల దీక్ష



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ పాలన కొనసాగిస్తోందని డిసిసి అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ ఆరోపించారు. రాహుల్ గాంధీ ఎంపీ పదవి నుండి అనర్హత వేటు వేయడాన్ని ఖండిస్తూ ఏఐసీసీ, టిపిసిసి పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఒకరోజు దీక్ష చేపట్టారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అనర్హత వేటు వేశారని ఆరోపించారు. తమ నాయకుడిపై ఎన్ని కేసులు పెట్టి జైలుకు పంపించినా కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. దేశ సంపదను ఆదానీ, అంబానీలకు దోచి పెడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి తీరును వ్యతిరేకిస్తూ మాట్లాడిన రాహుల్ గాంధీపై ప్రధాని మోదీ కక్షగట్టారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడ్మ బొజ్జు పటేల్, బోథ్ నియోజకవర్గ నాయకులు ఆడే గజేందర్, నాయకులు షకీల్, ఎస్‌కే కలీం, రాజేందర్, మోతీరాం పాల్గొన్నారు.

సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను తప్పనిసరిగా పాటించాలి



నవతెలంగాణ-నస్పూర్

రక్షణే ధ్యేయంగా తెలిపే సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను తమ రోజు వారి విధిలో తప్పక పాటించాలని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అన్నారు. సోమవారం ఎస్ఆర్పి గ్రూప్ ఏజెంట్ గోపాల్‌సింగ్, రెస్క్యూ ఇన్‌చార్జ్ రామ్మోహన్, గని డిప్యూటీ జనరల్ మేనేజర్ సంతోష్‌కుమార్‌తో కలిసి ఎస్ఆర్పి 3,3ఏ సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ ఆనంద్ మాట్లాడుతూ ఉద్యోగుల వ్యక్తిగత భద్రత, ప్రతి క్షణం వ్యక్తిగత భద్రత పాటిస్తూ, పని స్థలాలలో వ్యక్తిగత రక్షణ పరికరాలను ఎల్లపుడూ ధరించి, పని స్థలాలలో ఎల్లవేళల అప్రమత్తతో ఉండాలని అవగాహనా కల్పించారు. అదేవిధంగా ఉద్యోగులను లైన్మెన్, మైనింగ్ సర్దార్‌ని సేఫ్ ఆపరేటింగ్ ప్రొసిజర్(ఎస్ఓపీ) గురించి ప్రశ్నలు అడిగారు. దానికి వారు సరియైన సమాధానలు చెప్పారు. స్వీయ రక్షణ గురించి రెస్క్యూ ఇన్‌చార్జ్ రామ్మోహన్, రెస్క్యూ సిబ్బంది లాంప్ రూమ్ నుండి తీసుకోవడం, ఎస్‌సిఎస్ఆర్ ఎలా, ఎప్పుడు వాడలో, తీసుకోవాల్సిన జాగ్రతల గురించి పూర్తి అవగాహన కల్పించారు. రక్షణ పాటిస్తూ అందరు క్షేమంగా ఇంటి నుండి ఎలా అయితే విధులకు హాజరు అవుతారో తిరిగి ఇంటికి అలానే వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి మహేందర్, డిప్యూటీ మేనేజర్ చంద్ర మూర్తి, గని పిట్ సెక్రటరీ రిక్కల గోపాల్, ఫిట్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, వెంటిలేషన్ ఆఫీసర్ కే. అరుణ్ కుమార్, డిప్యూటీ మేనేజర్ మర్రి రమేష్, ఇంజనీర్ సాయి శ్రావణ్, సీనియర్ అండర్ మేనేజర్ పూర్ణ చందర్, వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్ రాజమల్లు, గని ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆయుష్ అవగాహనా సదస్సు



నవతెలంగాణ-తలమడుగు

మానవ శరీరానికి అవసరమున్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల శరీరానికి ఎలాంటి జబ్బులు రాకుండా ఉంటాయని ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు సోమవారం లింగి కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు ఆయుష్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల కోసం ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తోందన్నారు. ఇందులో రాగి లడ్డుతో పాటు అనేక రకాల పోషకాహార పదార్థాలు అందించారు. అంతేకాకుండా ప్రతిరోజు పిల్లలకు ఎక్కువగా న్యూట్రిషన్ ఫుడ్ ఇవ్వాలని సూచించారు. రాగి లడ్డులో రక్తహీనతను దూరం చేసే గుణం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు విద్యార్థులు యోగా, ధ్యానం లాంటివి తప్పనిసరిగా చేయాలని, దీని ద్వారా శరీర అలసట వీడడంతో పాటు శరీరంలోని అవయవాలన్నీ బలంగా తయారవుతాయని తెలిపారు. యోగా, ధ్యానం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది జయబాబు, ఇన్‌చార్జి టీచర్ రేవతి, ప్రియాంక, ఏఎన్ఎం రాణి,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

31న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 31న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ 92వ వర్ధంతి సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ తెలిపారు. జిల్లాలోని యువత శిబిరంలో పాల్గొని తమ వంతుగా రక్తాన్ని దానం చేయాలని కోరారు. రక్తహీనత, తలసేమియా బాధతో చాలామంది ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సరైన సమయంలో రక్తం అందక బాలింతలు చనిపోతున్నారని తెలిపారు. రక్తదానం చేయడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహకార కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్, గేడం టికనంద్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి రాజేశ్వర్ కోరారు.

సమ్మె బాట పట్టిన వీఓఏలు

నవతెలంగాణ-ముధోల్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఐకేపీ వీఓఏలు సోమవారం సమ్మె బాటను పట్టారు. వీఓఏల సంఘం పిలుపుమేరకు సోమవారం ముధోల్ ఏపీఎం గురుచరణ్‌కు ముదోల్, బాసర మండలాలకు చెందిన వీఓఏలు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఓఏలను సెర్ప్ ఉద్యోగుల గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కనీస వేతనం రూ.26వేలు అదేవిధంగా వీఓ గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెల నెల వ్యక్తిగత అకౌంట్‌లో జమ చేయాలని అన్నారు. ఐడి కార్డులు ఇవ్వాలని రూ.10 లక్షలు సాధారణ భీమా, ఆరోగ్య బీమా కల్పించాలని తెలియజేశారు. అర్హులైన వీఓఎలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్షులు అధ్యక్షులు రాజు, సాయి పవన్ కార్యదర్శులు కేరుబా నాగవి, కోశాధికారులు సుభద్ర అలాగే సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వైకుంఠపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని వైకుంఠపూర్ గ్రామంలో సోమవారం ఎన్ఆర్ఈజీఎస్ రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ మహిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చిన్నయ్య, ఎంపీటీసీ లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఇంటిలోని చెత్త రోడ్డుపై వేయకుండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో వేసి పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరిపల్లి రాజు, భోజారెడ్డి, మల్లయ్య రమణయ్య, పంచాయతీ కార్యదర్శి చందు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలపై కక్షపూరిత చర్యలు సరికాదు

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో
- సారంగాపూర్‌లో మంత్రి ఐకేరెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

ప్రతిపక్షాలపై కక్షపూరిత చర్యలు తగవని లక్ష్మణచాంద సర్పంచ్ ముత్యంరెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టడం, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం, అదేవిధంగా ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మెన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా లక్ష్మణచాంద మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తన అనుచరులతో ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రతి పక్ష పార్టీల పట్ల కక్షపూరిత ధోరణి అవలంభించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య, ఎంపీటీసీలు గడ్డం నర్సారెడ్డి, తిప్పని రాజేశ్వర్, నాయకులు బన్నెబోయిన పోశెట్టి, రాంరెడ్డి, ఓస రాజు, అడిచర్ల శంకర్, ప్రశాంత్‌రెడ్డి, నరేష్, రాజు, రవీంధర్‌గౌడ్, చెవ్వ రాజేశ్వర్, దశగౌడ్ పాల్గొన్నారు.

సారంగాపూర్:నిర్మల్ మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి పోలీసులు ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా సారంగాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నిర్మల్-స్వర్ణ రహదారి బస్టాండ్ వద్ద మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిర్మల్ పట్టణ మున్సిపాలిటీలో జరిగిన అవకతవకాలపై ఆధారాలతో నిరూపించడాన్ని మంత్రి ఆయన అనుచరులు జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు మహేశ్వర్‌రెడ్డిపై అక్రమంగా కేసులు పెట్టారని మండి పడ్డారు. మున్సిపాలిటీ ఉద్యోగాల్లో అక్రమాలు జరగకపోతే కేటాయించిన ఉద్యోగాలను ఆనాడే ఎందుకూ రద్దు చేశారని ప్రశ్నించారు. వెంటనే మహేశ్వర్‌రెడ్డికి ఇచ్చిన నోటీసులను వెనిక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ సామల వీరయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ శంకర్‌రెడ్డి, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బడి పోతన్న, మండల బీసీ సెల్ కన్వీనర్ మధు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, సీనియర్ నాయకులు శ్రావణ్ కుమార్, సాయబ్ రావు, భూమరెడ్డి, లక్ష్మణ్, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.


సారంగాపూర్‌లో..


దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్:మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలోని ఎన్‌హెచ్ 61 రోడ్డుపై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్మల్ డీసీసీ అధ్యక్షులు దొడ్డికింది ముత్యంరెడ్డి మాట్లాడుతూ నిర్మల్ మున్సిపల్ శాఖకు సంబంధించిన 42 ఉద్యోగాలను స్థానిక మంత్రి, మున్సిపల్ చైర్మెన్ కలిసి అమ్ముకున్న విషయాన్ని ఏఐసీసీ అమలు కమిటీ చైర్మెన్ ఎలేటి మహేశ్వర్ రెడ్డి అన్ని ఆధారాలతో నిరూపించారని అన్నారు. అందుకు


దిలావర్‌పూర్‌లో..

కక్షగట్టిన బీఆర్ఎస్ పట్టణ ప్రెసిడెంట్ కేసు పెట్టారు. కాగా శనివారం మహేశ్వర్‌రెడ్డి నివాసానికి పోలీసులు నోటీసులు అంటించారు. అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు చర్య అని తెలిపారు అందుకు ఆగ్రహించిన మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి మహేశ్వర్‌రెడ్డిపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, జెడ్పీటీసీ తక్కల రమణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరేష్ కుమార్, మంద మల్లేష్, ఆంగోత్ రవి, సాయిరెడ్డి, యూసుఫ్, సందీప్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, శంకర్ రెడ్డి, రాంరెడ్డి, ముత్యం, ఉదయ్, సాయి, యోగేందర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

నర్సాపూర్(జి)లో...

ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఎంపీ పదవిపై అనర్హత వేటు, అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి, రాంపూర్ సర్పంచ్ గోవింద్‌రెడ్డి, నాయకులు బొప్పారం సాయన్న, ప్రవీణ్ పటేల్, ఉమామహేశ్వర్, బర్కుంట లక్ష్మణ్, గణేష్ పటేల్, శ్రీకాంత్‌రెడ్డి, నవీన్, దయాకర్ పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కడెం

దస్తురబాద్ మండలంలోని మున్యాల్ తండా రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు చందు నాయక్ కుమారుడి వివాహం కడెం మండలంలోని అక్కకొండ లక్ష్మి నర్సింహస్వామి దేవాలయంలో సోమవారం జరుగగా వివాహ వేడుకకు ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కడెం మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్త, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నల్ల జీవన్‌రెడ్డి, కడెం మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు స్టీఫెన్, దస్తురాబాద్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఐలయ్య పలువురు సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జైనథ్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ వైద్య ఉమేష్ అన్నారు. సోమవారం మండలంలోని కామాయి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను పంపిణీ చేస్తోందని అన్నారు. గ్రామప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సచిన్, వీటి సురేందర్ పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో సోమవారం రాథోడ్ విమలబాయి ఫుల్ సింగ్ దంపతుల కనిష్ట పుత్రిక వివాహ వేడుకలు జరిగాయి. పేద కుటుంబం కావడంతో దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మెన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ ఫౌండేషన్ తరపునా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి రూ.10వేల ఆర్థిక సాయాన్ని వధువు కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో దివ్యశ్రీ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్

ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం తమ కార్యాలయంలో అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని అన్నారు. పోలీసులకు, ప్రజలకు సంబంధాలు మెరుగుపరుస్తూ, శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యం అన్నారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజాదివస్ కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని అన్నారు. అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని అన్నారు. లేదా జిల్లా వాట్సప్ నెంబర్ 8712659599కు సమాచారం తెలియజేయాలని కోరారు.

గోగానాయక్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గోల్డ్‌మెడల్

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని గోగానాయక్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీలో గోగానాయక్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు హాజరై అందులో ఆడే మహేష్ విద్యార్థికి గోల్డ్ మెడల్ ఆడే, రాణికి సిల్వర్ మెడల్, జాదవ్ సునిత సిల్వర్ మెడల్ రావడంతో వారికి సోమవారం ప్రాథమిక పాఠశాలలో స్థానిక సర్పంచ్ జాదవ్ సునిత గణపతిలు విద్యార్థులకు అభినందనలు తెలిపి వారికి శాలువా పులామాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండి ప్రయివేట్ పాఠశాలకు దీటుగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, గ్రామస్తులు ఉన్నారు.

వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా జనార్దన్

నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సోన్ మండలంలోని గంజాల్ గ్రామానికి చెందిన పసుపుల జనార్దన్‌కు ఇంపాక్ట్ ఫౌండేషన్ నుండి వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా సర్టిఫికెట్ పొందాడు. ఆదివారం రాత్రి నిజామాబాద్‌లో నిర్వహించిన ఇంపాక్ట్ కార్యక్రమంలో ఇంపాక్ట్ ప్రతినిధులు లాబిశెట్టి మహేష్ కుమార్, నక్క నవీన్, మహేందర్‌లు సర్టిఫికేట్‌ను అందజేశారు. కాగా సోమవారం ముధోల్ ఎంపీడీఓ సురేష్ బాబు, ఎంపీఓ అమీర్ ఖాన్, నాయకులు, కవులు, తోటి సిబ్బంది ఆయనను అభినందించారు.

పాఠశాలలో చిరుధాన్యాల ప్రదర్శన

నవతెలంగాణ-నార్నూర్

పోషణ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని మాన్యాపూర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి సీడీపీఓ ఉమా అంగన్‌వాడీ టీచర్‌లు చిరుధాన్యాల ప్రదర్శన చేసి విద్యార్థినులకు వివరించారు. వైద్యశిబిరం ఏర్పాటు చేసి రక్త పరీక్షలు నిర్వహించారు. రక్త హీనత లేకుండా ఉండటానికి ఈ కార్యక్రమంలో రక్త పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు నైతం లక్ష్మీ, డురే వందన, ప్రదీపిక పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, పాఠశాల సిబ్బంది అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ప్రచారం, ప్రజాధారణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. సీడీపీఓలు, సూపర్ వైజర్లు కేంద్రాల పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. జిల్లాలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఏ ఒక్క సామ్-మామ్ కేసులు ఉండకూడదని, అందుకు ప్రణాళికలతో కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో పెండ్లి అయిన నాటి నుండి మహిళల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించాలని అన్నారు. రక్త హీనతతో బాధపడుతున్న వారికీ పౌష్టికాహారం అందించడంతో పాటు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలను తప్పనిసరిగా అందించాలని అన్నారు. వచ్చే సంవత్సరం నుండి పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రత్యేక్ష పర్యవేక్షణ నిర్వహిస్తామని అన్నారు. ఆశ, అంగన్‌వాడీల పర్యవేక్షణ మహిళలపై ఉండాలని అన్నారు. వ్యవసాయం, ఉద్యాన శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవసరమైన చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు వంటివి స్థానికంగానే పండించే ప్రక్రియలను ప్రారంభించి రైతులను ప్రోత్సహించాలని అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో అవసరమైన పంటలను సాగు చేసుకునే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు ప్రోత్సహించాలని అన్నారు. మాంసాహార, పాల ఉత్పత్తులను స్థానికంగా లభ్యమయ్యే విధంగా పశు సంవర్ధక శాఖ అధికారులు రైతులకు వివరించి, ప్రోత్సహించాలని అన్నారు. అన్ని అంశాలలో వచ్చే సంవత్సరం ప్రగతి సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులకు ఆదేశించడం జరిగిందని, వచ్చే వారంలో శాఖల అధికారులు సమర్పించిన ప్రణాళికలను పరిశీలించి, తగిన సూచనలు జారీ చేస్తామని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి మిల్కా మాట్లాడుతూ సంబంధిత శాఖల సహకారంతో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పోషణ లోపం, రక్త హీనత, బలహీనంగా పుట్టే శిశువుల సంఖ్యను తగ్గించడం వంటి కార్యక్రమాలు పలు శాఖల సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. జన పోషణ సాంకేతిక సహాయంతో లబ్దిదారులకు పౌష్టికాహారాన్ని అందించడం జరిగి వారి ప్రవర్తనలో సానుకూలమైన మార్పులను తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్‌లను, స్థానిక ప్రజాప్రతినిధులను, వివిధ శాఖల అధికారుల సమన్వయ సహకారంతో పోషణ లోపం లేకుండా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం చిరుధాన్యాల ప్రచారం ప్రజాధారణ అనే కార్యక్రమం కింద అంగన్‌వాడీల ద్వారా చిరుధాన్యాలు అందిస్తున్నామని అన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలుగా తీర్చి దిద్దడం, అనీమియా నిర్మూలన, పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్మాణం, పెరటి తోటల పెంపకం, చిరుధాన్యాల వంటల సాగు, బలవంతమైన భోజనం అందించడం, మిషన్ భగీరథ నీటి సరఫరా, ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రీ-



ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా సృజనాత్మకతతో పరికరాలు తయారు చేయడం, తదితర కార్యక్రమాల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని అన్నారు. అనంతరం పోషణ్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. స్త్రీ శిశుసంక్షేమ శాఖ అంగన్‌వాడీలు వండిన చిరుధాన్యాల స్టాల్‌ను కలెక్టర్ సందర్శించి, పదార్థాలు తయారు విధానం, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బలవర్ధకమైన వంటల విధానాన్ని లబ్దిదారులకు వివరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.నటరాజ్, ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీఓ రమేష్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

నవతెలంగాణ-నార్నూర్



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలని జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. సోమవారం గాదిగూడ మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్మెన్ జనార్ధన్ రాథోడ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు సంక్షేమ ఫలాలు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్తు ప్రజల్లో మమేకమై ప్రజలను చైతన్యం చేస్తూ, ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ నారదాసు, ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ జెడ్పీ చైర్మెన్ కోవ లక్ష్మీ, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప, మండల అధ్యక్షుడు బాదిరావ్, ఎంపీపీ చంద్రకళ రాజు, వైస్ ఎంపీపీ యోగేష్, గాదిగూడ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అర్జీలు పెండింగ్ పెట్టొద్దు

నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజనులు అందించే అర్జీలను పెండింగ్‌లో పెట్టవద్దని ఐటీడీఏ ఏపీఓ జనరల్ భీంరావు అన్నారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుంచి అర్జీలను స్వీకరించారు. రైతుబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలంటూ దరఖాస్తులు అందజేశారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి కుమురం బాలు, ఓఎస్డీ కృష్ణయ్య, పీవీటీజీ ఏపీఓ ఆత్రం భాస్కర్, ఏఓ రాంబాబు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

వేడుకగా బీరప్ప ఆలయ విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని పోచమ్మ గల్లీలో సోమవారం బీరప్ప ఆలయ విగ్రహ ప్రతిష్టాపన వేడుకగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయ ప్రాంగణంలో పండితులు మురళి శ్రోతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేదమంత్రాలతో చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణరావు, ఆలయ కమిటీ సభ్యులు పోతన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలించి చర్యలు చేపట్టాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజావాణిలో అందిన అర్జీలను పరిశీలించి, చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. భూసంబంధ, భూముల పట్టాలు, ఫించన్‌ల మంజూరు, ఉపాధి అవకాశాలు, తదితర అంశాలకు సంబంధించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించి, వాటి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలకు ధరణి పోర్టల్‌లో మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తుదారులకు వివరించారు. వ్యక్తిగత, పట్టా భూముల సమస్యలకు సంబంధించి కోర్టులో దావా వేసుకోవాలని సూచించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి అర్జీలపై శాఖల వారీగా సమీక్షించారు. వచ్చే వారం నాటికి పెండింగ్‌లో ఉన్న అర్జీలపై యాభై శాతం చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గత వారం నాటికి 834 అర్జీలు పెండింగ్‌లో ఉండగా 299 అర్జీలు గత వారంలో శాఖల అధికారులు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఇంకను 535 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వాటిపై ఆయా శాఖాధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎంపీడీఓల పరిధిలో 38, తహసీల్దార్ల పరిధిలో 143, ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలో 189, వివిధ జిల్లా అధికారుల పరిధిలో 162 పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వచ్చే రెండు మూడు వారాల్లోగా పెండింగ్‌లో ఉన్న అన్ని అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఎన్.నటరాజ్, ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీఓ రమేష్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన పంచమి ఉత్సవం

నవతెలంగాణ-బేల

పరమ పూజ్య సంత్ శ్రీ సద్గురు నానాజీ మహారాజ్ జాగృత దేవస్థానం కాప్సీలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి యేటా నిర్వహించే పంచమి ఉత్సవ కార్యక్రమం సోమవారంతో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమం సందర్భంగా ఘట స్థాపన, కలశ పూజతో నిత్యం పూజ, మహారాజ్ గ్రంథం చదువుతూ ప్రతి రోజూ భజన కార్యక్రమాలు నిర్వహించగా గ్రామంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగింపు సందర్భంగా నానాజీ మహారాజ్ చిత్ర పటాన్ని పల్లకిలో ఉంచి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభా యాత్రలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన బృందాలు పాల్గొని వారి భక్తి భావాన్ని చాటారు. ఇటు గ్రామస్తులు పల్లకికి ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నానాజీ మహారాజ్‌కు ప్రత్యేక హారతి ఇచ్చి దహీహండి, కాళ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచమి ఉత్సవ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జోగు రామన్న హజరై మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా కాప్సీ గ్రామంలో సంత్ శ్రీ నానాజీ మహారాజ్ పంచమి ఉత్సవ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని, వారి మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలంతా ఇలాగే భక్తి భావం వైపు వెళ్లి చెడు వ్యసనాలు, చెడు అలవాట్లను



దూరం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు గంద్రత్ సుజాత, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చిట్యాల సుహాసినిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీషా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రావుత్ మనోహర్, మండల నాయకులు గంభీర్ ఠాక్రె, సతీష్ పవార్, కళ్లెం ప్రమోద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, బీజేపీ మండల అధ్యక్షులు దత్త నిక్కం, భక్తులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-హాజీపూర్



మాధవ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ మంచిర్యాల ఆధ్వర్యంలో ర్యాలీ గడపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి గిరిజన విద్యార్థులకు వార్షిక పరీక్షల ఉపయోగార్థం సోమవారం స్కేలు పెన్నులు, రబ్బర్లు, పెన్సిల్స్ ,షార్ప్ నర్స్, స్టేషనరీ వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ బద్రీనారాయణ, కార్యదర్శి ఎం.రవీందర్‌రెడ్డి, కోశాధికారి రేవెల్లి కృష్ణ బాబు, కష్ణ భాస్కర్, కుమార్ యాదవ్, సమితి సభ్యులు పెంటా శ్రీనివాస్, ముదిగిరి మల్లేష్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-భీమారం



పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత తెలిపారు. పోషణ పక్షోత్సవాల్లో బాగంగా సోమవారం కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పోషకాహారం, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. బాలింతలకు, చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలన్నారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి, తల్లి శిశువు ఆనారోగ్య సమస్యలను అధిగమించవచ్చని వివరించారు. కార్యక్రమలో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ కనకలక్ష్మీ, మండల అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ పరిశ్రమల స్థాపనకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రఘుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధిత అధికారులు కృషి చేయాలని, చిన్న పరిశ్రమల స్థాపన ద్వారా స్థానికులకు ఉపాధి లభిస్తుందని, జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లుల ద్వారా అనేక మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. టీఎస్ ఐ పాస్ పోర్టల్‌లో పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న వారికి జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ ఆమోదం ప్రకారం వివిధ శాఖలకు సంబంధించిన అనుమతులను నిబంధనల మేరకు త్వరితగతిన మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. టి ప్రైడ్ పథకం కింద 2 యూనిట్లకు పెట్టుబడి రాయితీ, 4 యూనిట్లకు వడ్డీ రాయితీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల ప్రాజెక్టు అధికారి అశోక్, ఎల్‌డీఎం కోవ హనుమంతరావు, ఎస్సీ కార్పొరేషన్ అధికారి సజీవన్, డీటీసీపీ, మైనింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు వేగవంతం

నవతెలంగాణ-తాండూర్

మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగ కొనసాగుతున్నట్లు ఏపీఓ నందకుమార్ తెలిపారు. సోమవారం మాదారం త్రీ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు. మండలంలోని 15 గ్రామపంచాయతీలలో సోమవారం 792 మంది కూలీలు హాజరైనట్లు వివరించారు. ఉపాధి హామీ పనిలో భాగంగా ఊట కుంటలు, చేపల కుంటలు చెరువుల్లో పూడిక తీత వంటి పనులు చేపట్టమని తెలిపారు. గ్రామపంచాయతీలో మొక్కల సంరక్షణ నర్సరీల నిర్వహణకు గాను 81 మంది పని చేశారని తెలిపారు. పనికి తగ్గ వేతనం ప్రకారం కూలి చెల్లిస్తున్న మన్నారు. సరైన పరిమాణంలో కొలతల ప్రకారం పని చేసిన వారికి ప్రభుత్వం రూ.265 దినసారని కూలీగా నిర్ణయించిందని తెలిపారు. కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.

సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

కిశోర బాలికలు సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, రమాదేవిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో, కిష్టాపూర్‌లోని కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలో వేరువేరుగా పోషన్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిశోర బాలికలు చిరుధాన్యాలు పౌష్టికమైన ఆహారం తీసుకుంటే రక్తహీనతకు లోను కాకుండా జాగ్రత్తపడవచ్చన్నారు. కిష్టాపూర్ కేజీబీవీ పాఠశాలలోని బాలికలకు రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫోన్కాల్ సర్పంచ్ జక్కు భూమేష్, పాఠశాల ఉపాధ్యాయులు ఏఎన్ఎం ఆశ పాల్గొన్నారు.

30న సీతారాముల కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జనకాపూర్ కోదండ రామాలయంలో ఈ నెల 30వ నిర్వహిచే సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి సీతారాముల కళ్యాణం ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సీతారాముల కల్యాణం భక్తుల సహకారంతో అంగరంగ వైభవంగా ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలే కాకుండా రెబ్బెన వాంకిడి, కెరమెరి తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరళిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిరిపురం భద్రయ్య, చిలుకూరి రవి, పత్రే గిరి, గాజర్ల శైలేందర్, తిరుపతి గుండు రమేష్, చిప్ప సురేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కాసిపేటలో ప్రజావాణి

నవతెలంగాణ-కాసిపేట

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై దరఖాస్తులు చేసుకుంటే, పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని ఎంపీడీఓ ఎంఏ అలీం పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

జై భారత్ రణభేరి రాష్ట్ర అధ్యక్షుడిగా జీవన్ జోయల్

నవతెలంగాణ-నస్పూర్

సంగారెడ్డిలో ఆదివారం జరిగిన జై భారత్ సామాజిక విప్లవ రణభేరి తెలంగాణ రాష్ట్ర సదస్సులో రాష్ట్ర అధ్యక్షులుగా జీవన్ జోయల్‌ను ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోల సత్యనారాయణ ఎన్నియ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ గ్రామాన ఎస్సీ, ఎస్టీ, బీసీల ఉద్యమాన్ని నిర్మించడమే జైభారత్ రణభేరి ప్రధాన లక్ష్యం అని, ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల కోసం గత రెండు దశాబ్దాలుగా జైభారత్ ఉద్యమం చేస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన నిర్మిస్తామని అన్నారు. సింగరేణి కార్మికున్ని రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏజెన్సీ గిరిజనులకు
ఓటు హక్కు తప్ప ఏహక్కూ లేదు

- సీఎల్పీ నేత బట్టి విక్రమార్క
- మండల కేంద్రానికి చేరుకున్న పాదయాత్ర



నవతెలంగాణ-రెబ్బన

ఆదిలాబాద్ ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనేతరులకు ఓటు హక్కు తప్ప మరే హక్కు లేకుండా సీఎం కేసీఆర్ చేశారని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క అన్నారు. ఆయన చేపట్టిన పాదయాత్ర సోమవారం రెబ్బన మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా జేకే గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అటవిలో ఉండి తరతరాలుగా వ్యవసాయం చేస్తున్న మాలీ వంశస్తులకు ధరణి వచ్చిన తర్వాత భూమిపై పట్టా హక్కు లేకుండా చేశారన్నారు. తెలంగాణలో మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు పెద్ద స్కాంల పథకాలన్నారు. లిక్కర్ స్కాంతో తెలంగాణ సమాజానికి తలవంపులు తెచ్చిన ఎంఎల్‌సీ కవిత అవినీతిని ఊడ్చివేస్తానని, లిక్కర్ కుంబకోణంలో కూడుకున్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అన్నారు. రాహుల్ గాంధీని శిక్షించడం భారత ప్రజాస్వామ్యాన్ని శిక్షించడమే అన్నారు. రాహుల్ గాంధీని పార్లమెంటు నుండి డిస్క్వాలీఫై చేయడం రాజ్యాంగాన్ని డిస్క్వాలీఫై చేయడమే అన్నారు. భూమి, నిరుద్యోగ ఆత్మగౌరవ, నీటి సమస్యలు పరిష్కారం కాకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న పథకాలు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే లేకుండా చేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు 8 రకాల సరుకులు ఇచ్చే అమ్మహస్తం పథకాన్ని తుంగలో తొక్కి బీఆర్ఎస్ ప్రభుత్వం మంగళం పాడిందన్నారు. ఫారెస్టు రైట్ యాక్ట్ ద్వారా లక్షల ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలిచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారన్నారు. కొత్త పాస్ పుస్తకాలు ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదన్నారు. ధరణి సాఫ్ట్‌వేర్ తీసుకొచ్చి పాత పట్టాలను ఆన్‌లైన్‌లో లేకుండా చేసి భూమిపై హక్కు లేకుండా చేసిన ప్రభుత్వమన్నారు. ఇండ్ల స్కీం లేకుండా హౌజింగ్ కార్పొరేషన్ ఎత్తివేసి డబుల్‌బెడ్‌రూం అని మాయమాటలు చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క గ్రామంలో కూడా ఇవ్వలేని పరిస్థితి బీఆర్ఎస్ ప్రభుత్వానిదని దుయ్యబట్టారు. ఇంటి స్థలాలు ఇవ్వకుండా మూడెకరాల భూమి పంపిణీ చేస్తానని తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఉన్న ల్యాండ్ అసైండ్‌మెంట్ కమిటీలను రద్దు చేసి పేదలకు భూమి పంపిణీ లేకుండా చేసిన ఘనత కేసీఆర్‌దే అని విమర్శించారు. అనంతరం ఖైరిగూడ గ్రామం నుండి మొదలైన పాదయాత్ర కొండపెల్లి బోరింగ్, కాగజ్‌నగర్ క్రాస్ రోడ్డు, ఇందిరానగర్, పుంజుమేరగూడెం, నక్కలగూడెం, రెబ్బెన, గోలేటి క్రాస్ రోడ్డు, పులికుంట, రేపల్లివాడ వరకు పాదయాత్ర కొనసాగింది. పులికుంట గ్రామం తర్వాత బెల్లంపల్లి శివారులో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు సీఎల్‌పీ నేత బట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలికారు. సోమవారం రాత్రికి బెల్లంపల్లి నియోజకవర్గం రేపల్లివాడ గ్రామంలో రాత్రికి బస చేయనున్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ వర్కర్ల కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం తేవాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించాలన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నగరం పద్మ, దుర్గం అనిత, సరస్వతి, జడం లక్ష్మి, మీనా, సురేఖ పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల చేస్తున్న విధానానికి వ్యతిరేకంగా ఏప్రిల్ నెలలో ఛలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంగర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఛలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంగర్ష్ ర్యాలీ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 8 ఏండ్లుగా దేశంలో అమలుచేస్తున్న కార్పొరేట్ మతోన్మాద, అనుకూల విధానాలను తక్షణం విరమించుకోవాలని, 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన నినాదం కారుమబ్బుల కరిగిపోయిందన్నారు. పేద, మధ్య తరగతి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏండ్లు పైబడిన వారందరికి పెన్షన్ చెల్లించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను, విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలని, ధనవంతులపై పన్నులు విధించాలని, కార్పొరేట్ పన్నులు పెంచాలని, సంపద పన్నును ప్రవేశపెట్టాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని, ఆహార వస్తువులు, నిత్యవసర సరుకులపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్‌పై కేంద్రం ఎక్సైజ్ సుంకం ఘననీయంగా తగ్గించాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఆయన కోరారు.

మావోయిస్టులకు సహకరించొద్దు

- రామగుండం సీపీ రేమా రాజేశ్వరి
- మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో 'పోలీసులు మీ కోసం'
- నిరుపేదలకు దుస్తులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ-కోటపల్లి

మావోయిస్టులకు సహకరించ వద్దని రామగుండం పోలీస్ కమిషనర్ రేమా రాజేశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని వెంచపల్లి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించారు. మహా రాష్ట్ర, తెలంగాణ సరిహద్దు అయిన వేంచపల్లి దగ్గర మావోయిస్టు ప్రభావిత ప్రాంతం అధికంగా ఉండటంతో నది పరివాహక ప్రాంతాలును జల్లెడ పట్టారు. అనంతరం 'పోలీసులు మీ కోసం' కార్యక్రమంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు, దుస్తువులు,వద్దులకు దుపట్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తారని అన్నారు. ఎక్కడ అన్యాయం జరిగినా అన్యాయాన్ని సహించరనీ అన్నారు. రోజు ప్రజలలో ఉంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని అన్నారు .గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి సహకరించ వద్దని అన్నారు. అంతేకాకుండా అడవిలో ఉండే మావోయిస్టులకు సహకరించి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. మావోయిస్టులు అసాంఘిక కార్యకలాపాలకు అలవాటు పడి జన జీవనానికి దూరంగా ఉంటున్నారని అన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు.

నిరంతరం నిఘలో ఉంటున్నాం

అనంతరం కోటపల్లి ఎస్సై వెంకట్ మాట్లాడుతూ కోటపల్లి పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. గ్రామాలలో ప్రతి నది పరివాహక ప్రాంతాలలో పోలీసుల పర్యవేక్షనలో ఉంటున్నామన్నారు. మావోయిస్టులకు ఎవరైనా సహకరించినా అసాంఘిక శక్తులతో చేతులు కలిపిన సమాచారం అందుతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై నిఘా పెట్టాలని అన్నారు. యువతను పక్క దారి పట్టించడానికి అవకాశం ఎక్కువగా ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. యువత క్రీడలలో పాటు చదువులో రాణిస్తూ ఉన్నత స్థాయిలో ఉండాలని తల్లిదండ్రులకు గొప్ప పేరు ప్రఖ్యతలు తేవలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీపీ సుధీర్, ఏసిపి నరేందర్, చెన్నూర్ సీఐ వాసుదేవరావు, జనగామ ఎంపీటీసీ మరీశెట్టి తిరుపతి, వెంచపల్లి సర్పంచ్ పడాల రాజు బాయ్, సుపాక సర్పంచ్ కాషెట్టి సతీష్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

రామకృష్ణాపూర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ జంగం కళ, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ లోని స్థానిక ఆర్‌కే సీఓఏ క్లబ్‌లో 14వ వార్డు కౌన్సిలర్ గద్దం విజయ, రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో 18 సంవత్సరాలు నిండిన వారు, వార్డు ప్రజలు కంటి పరీక్ష చేసుకోవాలని సూచించారు. వారికి వెంటనే కండ్లద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే కంటి ఆపరేషన్ అవసరమైన వారికి మంచిర్యాల ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు చేపిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, కోఆప్షన్ సభ్యుడు కంభగోని సుదర్శన్ గౌడ పాల్గొన్నారు.

జన్నారం : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేదలకు అందిస్తున్న కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలాపూర్ గ్రామ సర్పంచ్ నైనాల తిరుపతి అన్నారు. సోమవారం మండలంలోని తపాలపూర్ గ్రామపంచాయతీలో కంటి వెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులపాటు గ్రామంలో ఈ శిభిరం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, ఎంపీటీసీ హడాయి లలిత, చింతా గుడా పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మల విజయ ధర్మ, ఏఎన్ఎం అపరంజి, మాధవి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, మండల మహిళా అధ్యక్షురాలు మామిడి సుశీల, వంశీ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండలంలోని మురళీగూడ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పోరిశెట్టి ఈశ్వరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి శాంతయ్య, కంటి వెలుగు వైద్యాధికారి సురేందర్ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం



నవతెలంగాణ-జన్నారం

కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ ఆర్మికుల కుటుంబంలోని మహిళలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఉచిత కుట్టు శిక్షణ తరగతులను సోమవారం కార్మిక శాఖ అధికారి రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్లు ఇస్తూ, ఉచితంగా 90 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా జిల్లా లేబర్ కార్యాలయం నుంచి ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ మండల కేంద్రంలో ఉచిత శిక్షణ నిర్వహించడానికి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్కల ప్రభాకర్ కృషివల్లే సాధ్యమైందన్నారు. ప్రతి ఒక్కరు ఈ శ్రమ్ కార్డును తీసుకోవాలన్నారు. మరో 25 మందితో త్వరలో మహమ్మదాబాద్ గ్రామంలో ఈ ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా లేబర్ అధికారికి ముల్కల ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏడి రఘునాథ్, సీనియర్ అసిస్టెంట్ నరసింహస్వామి, డాటా ఎంట్రీ అధికారి ప్రమోద్, ట్రైనింగ్ అధికారి ఆత్రం విమల, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్కల ప్రభాకర్, గుడెల్లి తిరుపతి, జాడిరాజన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్ పాల్గొన్నారు.

నేడు తాండూర్‌కు చేరుకోనున్న జోడోయాత్ర

నవతెలంగాణ-తాండూర్

పీపుల్ మార్చ్ కార్యక్రమంలో భాగంగా సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క ఇచ్చోడ మండలం పిప్పిరి గ్రామం నుండి ప్రారంభించిన హత్ సే జోడోయాత్ర మంగళవారం తాండూరుకు చేరుకోనుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరం దామోదర్‌రెడ్డి తెలిపారు. ఉదయం రేపల్లివాడ గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభమయి మధ్యాహ్నం బోయపల్లి బోర్డ్ చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వారిని ఘన స్వాగతం పలకాలని కోరారు.

మానవత్వాన్ని చాటిన ఓసీపీ ఉద్యోగులు

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఉపరితల గనిలో కాంట్రాక్ట్ కార్మికురాలుగా పనిచేస్తున్న ఫర్జానాకు చెందిన సైకిల్‌ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడంతో ఓసిలో పనిచేస్తున్న ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారులు కలిసి ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమరెడ్డి చేతుల మీదుగా ఆమెకు కొత్త సైకిల్‌ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే ఉపరితల గనిలో పనిచేస్తున్నటువంటి పదిమంది మహిళ కాంట్రాక్ట్ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారులు బొగ్గు ఉత్పత్తి చేస్తూ దేశానికి వెలుగులను ఇవ్వడమే కాకుండా ఆపదలో ఉన్నటువంటి వారిని ఆదుకుంటూ వారి జీవితాలలో కూడా వెలుగును నింపుతున్నారని కొనియాడారు. వారి యొక్క సేవ దృక్పథాన్ని అభినందిస్తూ, ఇక ముందు కూడా ఇలానే కొనసాగాలని అన్నారు. కార్యక్రమములో ఉపరితల గని మేనేజర్ సుధీర్ జక్కుల వార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎంవీఎస్ఏ చంద్ర శేఖర్, టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు అన్నయ్య మల్లారెడ్డి, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి భాజీ సైదా, హెచ్‌ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జీవన్ జోయాల్, అధికారుల ప్రతినిధి శ్యాం సుందర్‌రావు, సేఫ్టీ ఆఫీసర్, వీరయ్య, సర్వే అధికారి సంపత్, సంక్షేమ అధికారి బి.శంకర్, ఈపీ ఆపరేటర్ కాల్వ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేజీబీవీల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా సెక్టోరల్ అధికారి పద్మజ

నవతెలంగాణ-తాండూర్

కేజీబీవీ పాఠశాలల్లో పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా సెక్టోరల్ అధికారి పద్మజ తెలిపారు. సోమవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు రాబట్టాలన్నారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు భవిష్యత్తును నిర్ధారిస్తాయని తెలిపారు. జిల్లాలోని 18 కస్తూర్బా గురుకులాల్లో 631 మంది పదవ తరగతి విద్యార్థులు, 818 మంది ఇంటర్ విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. బాలికలు మంచి ఫలితాలు సాధించేలా బోధన సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వారి ఆరోగ్యం ఆహార నియమాల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తూ ఆందోళన చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట పాఠశాల ప్రిన్సిపాల్ కవిత ఉన్నారు.

వారసంతల వేలం

నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీలో మంగళవారం ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు వారసంతలకు వేలం పాట నిర్వహించనున్నట్లు సర్పంచ్ మడావి తిరుమల అనంతరావు, కార్యదర్శి ఎం.కవిత తెలిపారు. ఆదివారం పాత అంగడి బజార్ వద్ద నిర్వహించే వారసంత, గురువారం మేన్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వద్ద నిర్వహించే వారసంతలకు వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల గిరిజనులు వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్



ఆసిఫాబాద్ : జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు గుర్తింపునివ్వడం జరుగుతుందని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి జిల్లా మహిళా, శిశ, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు గుర్తింపునిచ్చి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సావిత్రి, క్షేత్రాధికారి రవికుమార్ పాల్గొన్నారు.

ఇంటి పన్ను వంద శాతం పూర్తి చేయాలి

నవతెలంగాణ-జైపూర్

ఇంటి పన్ను వసూళ్ల వంద శాతం పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీఓ ప్రభాకర్‌రావు అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ఆధార్ అప్‌డేట్ కోసం టాంటాం చేయించాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ క్రీడా ప్రాంగణాలు,బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పారిశుధ్య పనుల నిర్వహణ తీరుపై పలు సూచనలు చేశారు. సీసీ చార్జీల వసూలు, గ్రామ పంచాయతీ పరిధి నర్సరీల నిర్వహణ, లేబర్ రిపోర్టు తదితర పనుల నిర్వహణపై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అనిల్ కుమార్, ఈజీఎస్ ఏపీఓ బాలయ్య, ఈసీ రాజమౌళి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద అధ్యాపకుల ప్రచారం

నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. సోమవారం ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సౌకర్యాలను వివరిస్తూ విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రాజు మాట్లాడుతు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూడు సంవత్సరాలుగా అధిక ప్రవేశాలతో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అధ్యాపకులు మాట్లాడుతూ ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తూడూరు దత్తాత్రేయ, టీమాజి, బి.వెంకటేశం, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, మహేశ్ పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- బీజేపీ, కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా దక్కవు
- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-నిర్మల్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, 100 అసెంబ్లీ సీట్లు గెలిచి తీరుతామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మామడ మండలం మొండిగుట్టలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ హయంలో తెలంగాణకు చేసిందేమీ లేదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వీరి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డిజీల్, గ్యాస్, ఇతర నిత్యావసర సరకుల ధరలను పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తోందన్నారు. పెరగిన ధరలతో మహిళలు గ్యాస్ పొయి వెలిగించని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన పెట్రోల్, డీజీల్ ధరలతో వాహనాలను బయటికి తీయాలంటేనే వాహనదారులు బెంబేలెత్తుతున్నారన్నారు. ఇదిలా ఉంటే బీజేపీ కేంద్ర ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ, బీజేపీయేతర ప్రభుత్వాలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. తెలంగాణకు చిల్లిగవ్వ కూడా ఇవ్వడం లేదని, బీజేపీ ప్రభుత్వ తీరును ఎండగడితే, ఈడీ, సీబీఐ, ఐటీ లాంటి దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయిస్తోందని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ లాంటి నాయకులను నేరుగా ఎదుర్కునే ధైర్యం లేక ఎమ్మెల్సీ కవిత, ఇతర బీఆర్ఎస్ నేతలను దర్యాప్తు సంస్థల ద్వారా వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. దేశంలో బీజేపీ నాయకులే నీతిమంతులైనట్లు, కేవలం బీజేపీయేతర పార్టీ నాయకులపై కేంద్ర దర్యాప్తు సంస్థలను వాడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, దీంతో మౌలిక వసతులు మెరుగుపడ్డాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజల ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అయితే పొరుగు రాష్ట్రాల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో మనం చూస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, మహారాష్ట్ర నుంచి మన జైత్రయాత్ర ప్రారంభం కానుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకటరాంరెడ్డి, నాయకులు రాంకిషన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి

- జీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజారమేశ్



నవతెలంగాణ-జైపూర్

ఏప్రిల్ మొదటి వారంలో మొదలు కానున్న పది పరీక్షల్లో విద్యార్థులంతా మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని గోడిశ సురేఖ రాజ్(జీఎస్ఆర్) ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజారమేశ్ ఆకాంక్షించారు. మండల పరిధిలో గల 10వ తరగతి విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేసిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తన కూతురు పుట్టిన రోజును పురస్కరించుకుని పది పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షల్లో వచ్చే ప్రశ్నావళికి సరైన సమాధానాలు రాసి ఆశించిన మేరకు మార్కులు సాధించాలని సూచించారు. ఉన్నత చదువుల్లో రాణించి ఇటు తల్లిదండ్రులకు, అటు గురువులకు గౌరవం తీసుకురావాలని కోరారు. చెడు వ్యవసనాలు, అలవాట్లకు దూరంగా మంచి ఆలోచనతో భవిష్యత్తులను అత్యున్నత స్థానంలో నిలుపుకునేందుకు విద్యార్థులంతా కృషి చేస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాధుర్య, శ్రీనివాస్, అనురాధ, నరహరి, మొగిలి, రమాదేవి పాల్గొన్నారు.

పశువైద్యశాల భవనం పూర్తి చేయాలని వినతి



నవతెలంగాణ-దండేపల్లి

మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న మండల పశువైద్యశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ నటరత్న యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మెన మహేష్ సోమవారం ప్రజా ఫిర్యాదు విభాగంలో వినతిపత్రాన్ని అందజేశారు. ప్రసుత్త పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరడంతో 8ఏండ్ల క్రితం ఐటీడీఏ రూ.13లక్షల నిధులతో భవన నిర్మాణం పనులు చేపట్టారు. సంబంధిత కాంట్రాక్టర్ కేవలం ఓపెన్ స్లాబ్ వేసి నిర్మాణ పనులను అసంపూర్తిగా వదిలేశారు. 8 ఏళ్లుగా పశు వైద్యశాల భవనం అసంపూర్తిగా నిలిచిపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. పశు వైద్యశాలకు వచ్చే మందులు, గడ్డి విత్తనాలు నిల్వ చేసేందుకు భవనం లేక ఇబ్బందులు తలెతుతున్నాయని, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి అసంపూర్తిగా నిలిచిపోయిన పశువైద్యశాల భవననిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ హన్మంతరావును కోరారు. కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు సరిగే నర్సయ్య, ఎనగందుల రాజమౌళి ఉన్నారు.

పోషకారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-దండేపల్లి

పోషకారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని లక్షెట్టిపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో రేష్మ అన్నారు. దండేపల్లిలో 2వ అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషణ పక్వాడ్ పక్షం కార్యక్రమంలో భాగంగా కస్టర్ పరిధి గర్భిణులకు సీమంతలు, పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ కిషోర బాలికలకు చిరుధాన్యాలతో ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయని, పోషకాహారం కలిగిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. పోషకారం తీసుకోవడం వల్ల గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భిణులు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లలకు ఇవాల్సిన అనుబంధ పోషకాహారాలను వివరించారు. మండలంలోని అన్ని కేంద్రాల్లో పోషణ పక్వాడ్ పక్ష రోజుల కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, మల్లేషం, మండల ఎసిపిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి, లక్ష్మి, ఏఎన్ఎం విజయకుమారి, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్ల, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జైపూర్ : అతి తక్కువ ధరతో అనేక పోషక విలువలు గల చిరుధాన్యాలను ఆహారంతో పాటు తీసుకోవడం ద్వారా ఆరోగ్యం సొంతమవుతుందని ఇందారం-2 అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త సౌజన్య సూచించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుమతి, అంగన్‌వాడీ కార్యకర్త నళినితో కలిసి సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాలైన చిరుధాన్యాల ప్రదర్శనతో చిరుధాన్యాల ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు వివరించారు. గర్భిణులతో పాటు చంటి పిల్ల తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. పాఠశాల విద్యకు ముందు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు అక్షరాలు, నేర్చుకోవడం, అక్షరాలను అభ్యసించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కల్పన, అంగన్‌వాడీ కేంద్రం పరిధి తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

కుష్టి వ్యాధిపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కుష్టి వ్యాధిపై డాక్టర్ సుంకన్న ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీపీఎం రమేష్, లేప్రో సొసైటీ కౌన్సిలర్ రాజేందర్, ఎల్‌టీ దిలీప్‌కుమార్, ఏఎన్ఎం మేఘన, సునీత, శకుంతల, సుస్మిత, బుజ్జి, భాగ్య, ఎంఎల్ హెచ్ పి గణేష్, సుమిత్ర, భానుప్రియ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కైరిగూడలో సీఎంపీఎఫ్ స్లిప్పులు పంపిణీ

నవతెలంగాణ - రెబ్బెన

బెల్లింపల్లి ఏరియాలోని కైరిగూడ ఓసీపీలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సీఎంపీఎఫ్ స్లిప్పులను సోమవారం మేనేజర్ ప్రవీన్ పాంటింగ్, చీఫ్ సెక్రటరీ వెంకటేశం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీన్ పాంటింగ్ మాట్లాడుతూ సీఎంపీఎఫ్ స్లిప్పుల్లో ఏమైనా తప్పులున్నట్టయితే వెంటనే వెల్ఫేర్ సెక్షన్‌లో సంప్రదించి సవరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ ఫిట్ సెక్రటరీ మాట్లాడుతూ సీఎంపీఎఫ్ స్లిప్పులు త్వరగా ఇచ్చినందుకు బెల్లంపల్లి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ భాస్కర్ చారి, రామ్మోహన్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ నాయకుల సమావేశం

నవతెలంగాణ - వాంకిడి

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామని మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు హాజరు కానున్నారని తెలిపారు. సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సింగరేణిలో ఎస్సీ రిజర్వేషన్ అమలు అభినందనీయం



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సంస్థ ఎస్సీ ఉద్యోగుల రిజర్వేషన్ అమలు, పదోన్నతులు, సంక్షేమం వంటి విషయాల్లో నిబంధనలకు మించి అమలు జరుపుతూ ఇతర కంపెనీలకు ఆదర్శప్రాయంగా నిలుస్తోందని జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు సుభాష్ పార్థీ ప్రశంసించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సోమవారం సింగరేణి కంపెనీకి సంబంధించి అమలు చేస్తున్న ఎస్సీ రూల్ ఆఫ్ రిజర్వేషన్, పదోన్నతులు తదితర అంశాలపై సింగరేణి ఉన్నతాధికారులతో సమీక్షించారు. సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ అధ్యక్షతన డైరెక్టర్ బలరామ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వివరాలు తెలిపారు. అనంతరం జాతీయ కమీషన్ సభ్యులు సుభాష్ పార్థీ మాట్లాడుతూ సింగరేణిలో నిర్దేషిత ఎస్సీ రిజర్వేషన్ 15 శాతం మించి 17 నుండి 20 శాతం అమలు జరుపడం అభినందనీయమన్నారు. ఆంబేద్కర్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించడమే కాకుండా అన్ని ఏరియాల్లో ఉత్సవాలు నిర్వహించుకోవడం కోసం ఒక్కొక్క ఏరియాకు రూ.60 వేలు మంజూరు చేయడం ప్రశంసనీయమన్నారు. అయితే దీనిని లక్ష రూపాయలకు పెంచాలని ఎస్సీ ఉద్యోగుల సంఘాలు కోరుతున్నాయని దీని పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ సంధర్భంగా సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎస్సీ రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుదని తెలిపారు. ఎస్సీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక చీఫ్ లైజన్ ఆఫీసర్‌తో పాటు ప్రతి ఏరియాలో ఏరియా ఆఫీసర్లను నియమించమన్నారు. అదేవిధంగా వారికి కావల్సిన కార్యాలయాలు, కూడా సమకూర్చామని, ఎస్సీ ఉద్యోగుల సమస్యల పట్ల పూర్తి సానుకూలంగా కంపెనీ ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో జాతీయ ఎస్సీ కమీషన్ హైదరాబాద్ రీజియన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు, ప్రైవేట్ సెక్రెటరీ నవీన్ రోహిలా డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ పాల్గొన్నారు.

అండగా ఉండేందుకు ముందుంటా

- మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యాంరావు



నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

ఆపదలో ఉన్నవారికి అండగా ఉండేందుకు మాలీ సంఘం ముందుంటుందని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యాంరావు అన్నారు. కోసిని గ్రామానికి చెందిన గుర్లే శంకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌత్రే గోపాల్, శివాపూర్ మాజీ ఎంపీటీసీ మందాడే సుధాకర్, వార్డ్ సభ్యులు వసాకే హనుమంతు, కోసిని గ్రామ పటేళ్ల సంఘం అధ్యక్షులు అదే బాబురావు, మాలీ సంఘం కోసిని గ్రామ కమిటీ అధ్యక్షులు మొర్లే బాబూరావు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ



నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళితే వారికి కృత్రిమ శ్వాస అందిస్తే ప్రాణాలతో బయటపడతారని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సీతారాం అన్నారు. భట్టుపల్లి, ఈజ్‌గాం, నౌగాంబస్తీ, సర్ సిల్క్ వైద్యాధికారులు, సిబ్బందికి సీపీఆర్‌పై సోమవారం కాగజ్‌నగర్ సీహెచ్ సీ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనర్లు డాక్టర్ నేహ, అజీం, క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎవరైన ఆక్సిజన్ అందక గుండె ఆగిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తికి వెంటనే సీపీఆర్ చేస్తే మళ్లీ గుండె కొట్టుకుని బతుకుతారన్నారు. కార్డియాక్ అరెస్ట్ లేదా హార్ట్ ఎటాక్, ఊపిరి తీసుకోకపోవడం, ప్రమాదాలు, మునిగిపోవడం, విషపదార్థం తీసుకున్నప్పుడు, కరెంట్‌షాక్‌కు గురైనప్పుడు వెంటనే సీపీఆర్ చేయాలని సూచించారు. ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నా లేదా శ్వాస సరిగా అందకపోయినా, భుజం తట్టినా పలకకపోయినా సీపీఆర్ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. ఎప్పుడు పడితే అప్పుడు, ఎలా పడితే అలా సీపీఆర్ చేయకూడదని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి వచ్చేలోగా జాగ్రత్తగా ఈ ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఓ డాక్టర్ ఇస్సాక్, హెచ్ ఈఓ బి. కోటేశ్వర్, ఆయా కేంద్రాల సూపర్ వైజర్లు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ ఎం, ఆశాలు పాల్గొన్నారు.

అర్జీయూకేటి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు



నవతెలంగాణ-బాసర

అర్జీయూకేటి యూనివర్సిటీలో ఇంజనీరింగ్ నాల్గో సంవత్సరం చదువుతున్న బాలికలు స్కాలర్‌షిప్‌లకు ఎంపికైనట్లు సోమవారం విసి వెంకటరమణ తెలిపారు. 32 మంది బాలికలకు ట్రాక్టర్ అండ్ క్యాంపుల్ ఇండియా సంస్థ ద్వారా శిక్షా భేటీయాన్ స్కిం కింద స్కాలర్‌షిప్‌లను అందించనున్నారు. ఎంపికైన విద్యార్థినులను వైస్ ఛాన్సలర్ వెంకటరమణ స్కాలర్షిప్ పత్రాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో స్కాలర్షిప్ సెక్షన్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జి విఠల్, చిన్నారెడ్డి, శ్వేత, హిమబిందు, సమీనా బేగం, నవకాంత్ పాల్గొన్నారు.

ఉస్మానియా యునివర్సిటీలో మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం పునరుద్దరణ

నవతెలంగాణ-జైపూర్

ఉస్మానియా యునివర్సిటీలో తిరిగి మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం పునరుద్ధరణతో బీటెక్, ఎంటెక్ కోర్సుల ప్రారంభానికి ఆ విభాగం పూర్వ విద్యార్థుల చొరవతో కోల్ ఇండియా సంస్థ బారీ సహకారానికి ముందుకు వచ్చింది. బోధకుల జీత భత్యాలు తదితరుల ఖర్చులు చెల్లించడానికి చైర్-ఏ ప్రొఫెసర్ కార్యక్రమంలో భాగంగా రూ. 3 కోట్ల డిపాజిట్‌ను అందించింది. సోమవారం యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఒప్పంద పత్రాలపై కోలిండియా చైర్మెన్, ఎండీ ప్రమోద్ మహాజన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ సంతకాలు చేశారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఉస్మానియా మాజీ విద్యార్థి, ప్రస్తుత కోలిండియా డైరెక్టర్ టెక్నికల్ బీ వీరారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోల్ ఇండియా చైర్మెన్ ప్రమోద్ మహాజన్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదివిన కళాశాల పట్ల అభిమానంతో తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో ఉస్మానియాలో మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం తిరిగి ప్రారంభం అవుతోందని పేర్కొన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి చొరవ చూపిన పూర్వ విద్యార్థులను తాను ప్రత్యేకించి అభినందిస్తున్నట్లు తెలిపారు. కళాశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత కోల్ ఇండియా డైరెక్టర్ టెక్నికల్ బీ విరారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఉస్మానియా యునివర్సిటీలో 1978 వరకు మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం ఉండేదని, ఆ విభాగంలో చదువుకున్న తనలాంటి అనేకమంది దేశంలోని పలు మైనింగ్ సంస్థలకు చైర్మన్‌లుగా డైరెక్టర్లుగా సేవలు అందిస్తున్నారన్నారు. ఒక మాజీ విద్యార్థిగా తను చదివిన కళాశాల అభివృద్ధికి తోడ్పటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలకేంద్రంలోని రైతువేదికలో సోమవారం ఎంపీపీ జాజిమొగ్గ సుజాత అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా మండలంలోని పలు శాఖల అధికారులు వారి నివేధికలను చదివి వినిపించారు. మండల వ్యవసాయాధికారి రాజుల నాయుడు మాట్లాడుతుండగా పోతపెల్లి సర్పంచ్ దాసరి చంద్రమౌళి కలుగజేసుకుని రైతుబంధు కొంతమంది పడుతూ కొంతమందికి పడడంలేదని అనగా ఆయన సమాధానమిస్తూ ట్రెజరీలో పెండింగ్ ఉన్నాయని, త్వరలో విడుదలవుతాయన్నారు. లోడ్‌పెల్లి సర్పంచ్ జాజిమొగ్గ శ్రీనివాస్ మాట్లాడుతూ తునికాకు రాయల్టీ డబ్బులు ఆకులు కోసిన వారికి పడకుండా కోయని వారికి పడ్డట్టు అటవీ శాఖ అధికారి సుధాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏపీఓ సతీష్ మాట్లాడుతూ సర్పంచ్ చంద్రమౌళి ఈజీఎస్ డబ్బులు ఉపాధిహామీ కూలీలకు అందడంలేదని, పేమెంట్లలో జాప్యం జరుగుతుందన్నారు. సకాలంలో కూలీలకు డబ్బులు వచ్చేలా చూడాలన్నారు. ఆర్‌టీసీ బస్సు సమయపాలన పాటించడంలేదని సభ్యులందరు ఆర్‌టీసీ అధికారులను నిలదీశారు. సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని ఆర్‌టీసీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ గంగాసింగ్, ఎంపీటీసీలు దూగుంట రాజన్న, చౌదరి కమల, మండల కోఆప్షన్ సభ్యుడు సాజిద్, ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి వామన్, డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మనోహర్, ఏపీఓ సతీష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హసీనా పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో ఐఎన్‌టీయూసీ బాయి బాట కార్యక్రమం



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని వర్క్ షాప్, స్టోర్, డిస్పెన్సరీలలో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ శంకర్రావు ఆధ్వర్యంలో సోమవారం బాయి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు వేజ్ బోర్డు, మెడికల్ ఇన్వాల్యుడేషన్ తగ్గించడం, రెస్ట్ హాల్స్, మినరల్ వాటర్ సౌకర్యం, లాకర్ సౌకర్యం సరిగా లేవని ఆరోపించారు. అలాగే పగలు కూడా రేడియం జాకెట్లు వేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని, డ్రెస్ కోడికే రేడియం స్టిక్కర్లు ఇవ్వాలని కార్మికులు కోరినట్లు తెలిపారు. కార్మికులకు పేర్లు మార్పు, స్పెషల్ ఇన్సెంటివ్‌లను ఇవ్వకపోవడాన్ని ఐఎన్టీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. కార్మికుల కాలనీలలో మంచినీరు, క్వార్టర్ల రిపేరు అప్లికేషన్ పెట్టిన వెంటనే చేయాలని కోరారు. మహిళా కార్మికులకు స్పెషల్ ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జన ప్రసాద్ ఇప్పటికే డిమాండ్ చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు కలవేన శ్యామ్, గరిగ స్వామి, భీమ్ రవి,పెట్టం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రవిశంకర్, తిరుపతి పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

నవతెలంగాణ-కడెం

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై కొసన రాజు అన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఆరుగురు వేర్వేరు గ్రామాలకు చెందిన అర్క వెంకటేష్, నేర్చపల్లి గణేష్, నైతం సురేష్, నిరటి శమిందర్, భూక్య రాజేందర్, శ్రీరాముల రవిని ఖానాపూర్ ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. మెజిస్ట్రేట్ ఒక రోజు జైలు శిక్ష విధించగా వారిని నిర్మల్ జైల్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై తమను నమ్ముకున్న కుటుంబాలకు తీరని దు:ఖాన్ని మిగుల్చొద్దని కోరారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సూచించారు.

కెరమెరి తహసీల్దార్‌గా మొహమ్మద్ జమీర్

నవతెలంగాణ-కెరమెరి



కెరమెరి తహసీల్దార్‌గా మొహమ్మద్ జమీర్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. సిర్పూర్(టి) లో విధులు నిర్వహించి బదిలీపై కెరమెరికి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూసమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 28 మార్చి 2023

బాసరలో బయటపడ్డ వీరభద్రుని విగ్రహం

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని బ్రాహ్మణ గల్లీలో సోమవారం వీరభద్రుని విగ్రహం బయట పడింది. ఇటీవల కురిసిన వర్షాలకు సాయిలుకు చెందిన పాత ఇంటి గోడలు తడిచి కూలిపోవడంతో అందులో నుండి విగ్రహం బయటపడింది. స్థానికులు దాన్ని శుభ్రం చేసి కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు బలగం రామ్‌మోహన్‌కు సమాచారం ఇవ్వగా దాన్ని పరిశీలించి, అది వీరభద్రుని విగ్రహమని తెలిపారు. ఇది 15వ శతాబ్దపు కాలం నాటిదై ఉంటుందని అభిప్రాయపడ్డారు. 8 చేతులతో ఉన్న ఈ విగ్రహం ముందు చేతుల్లో పొడుగాటి డాలు, కత్తి ఉన్నాయి. వెనుక ఉన్న చేతుల్లో త్రిశూలం, విల్లు, బాణం ఉన్నాయి. కుడి వైపు దక్షుడు, ఎడమ వైపు భద్రకాళి అంజలి ఘటించిన ముద్రలో ఉన్నట్లు వివరించారు. వీరభద్రుని విగ్రహాన్ని చూసేందుకు మండల ప్రజలు బారులుతీరారు.

బెల్టు షాపులు తొలగించాలి

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని కంజర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న బెల్ట్ షాపులను తొలగించాలని గ్రామానికి చెందిన యువకులు సోమవారం దిలావర్‌పూర్ పోలీస్‌స్టేషన్, ఎక్సైజ్ శాఖ, కలెక్టర్ కార్యాలయం, ప్రజావాణి, జిల్లా పోలీసు కార్యాలయాల్లో ఫిర్యాదు చేశారు. కొంతమంది స్వలాభం కోసం బెల్టు షాపులు, అనాధికారికంగా నిర్వహిస్తున్నారని యువత ఆగ్రహం వ్యక్తం చేశారు. వీడీసీ పేరిట కొంత మంది పోగై గ్రామ అభివృద్ధికోసం అంటూ వేలం పాట నిర్వహిస్తూ కొంత మందికి మద్యం షాపులను కట్టబెడుతూ పెత్తందారీ వ్యవస్థతో గ్రామంలో అజమాయిషీ చేస్తున్నారని యువకులు పేర్కొన్నారు. గత ఆరు నెలల క్రితమే గ్రామంలో ఎలాంటి మద్యం అమ్మకాలు ఉండకూడదని గ్రామస్తులంతా కలిసి తీసుకున్న నిర్ణయాన్ని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. నిబంధనలకు విరుద్ధంగా జరిపే మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఫిర్యాదులు చేశామని ఇకపై ఎప్పుడూ ఈ గ్రామంలో మద్యం అమ్మకాలు జరగకూడదని యువకులు వీడీసీ కమిటీని హెచ్చరించారు.

గ్రామ కమిటీలను చైతన్యం చేస్తూ ముందుకు పోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మావల మండలం కేంద్రంలోని మావల పార్క్‌లో ఏర్పాటు చేసిన గ్రామ కమిటీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు ఉమ్మడి కుటుంబం లాగా పనిచేస్తూ సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ప్రజలతో కార్యకర్తలు మమేకమై ఆత్మీయ సమ్మేళన ఉద్దేశాన్ని తెలియజేస్తూ ముందుకు పోవాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధర రూ.400 నుండి 1200 వరకు పెంచిందని అన్నారు. అదేవిధంగా పెట్రోలు డీజిల్ రేట్లను పెంచిందన్నారు. మహిళలకు బ్యాంక్ అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పి మోసం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ పెన్షన్, కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ రైతుబంధు, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. రాబోయే ఎలక్షన్‌లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలని అడగాలని అన్నారు. డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, జెడ్పీటీసీ నల్ల వనిత, ఎంపీపీ దర్శనాల సంగీత, మాజీ ఎంపీపీ చందాల ఈశ్వరి, గ్రామ సర్పంచ్‌లు రాగం గంగమ్మ, దొగ్గలి ప్రమీల, మడవి మయూరి, బీఆర్ఎస్ నాయకులు కస్తాల ప్రేమల, నల్ల రాజేశ్వర్, రాజన్న, ఏవన్, దొగ్గలి రాజేశ్వర్, గంగుల కిరణ్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు యోగాపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో భాగంగా కల మెడిటేషన్, ప్రాణాయామం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి నిపుణులు ప్రకాష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు అనవసరమైన ఒత్తిడిలకు లోను కాకుండా మనసుపై నియంత్రణ, శ్రద్ధ, ఆసక్తి, జ్ఞాపకశక్తి పెంపొందించుటకు యోగ, ధ్యానం ప్రాముఖ్యతను అందులోని మెలకువలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం అనిత, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాత్ రావు, ఆధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సొసైటీ బ్యాంకును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తాంసి

ప్రాథమిక సహకార సంఘం సొసైటీ బ్యాంకును రైతులు అన్ని విధాలుగా సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం సీఈఓ కేశవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ధనుంజయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా తాంసి, భీంపూర్ మండలాలకు చెందిన డైరెక్టర్లు సమావేశానికి హాజరయ్యారు. సీఈఓ కేశవ్ ఏజెండా చదివి సమావేశం కొనసాగించారు. సొసైటీ ఆధ్వర్యంలో గత సంవత్సరంలో శనగలు, జొన్నలు, కందులు కొనుగోలు ద్వారా వచ్చిన కమిషన్ డబ్బుల వివరాలు రైతులు తీసుకున్న రుణాలపై వచ్చిన వడ్డీ వివరాలను తెలియజేశారు. రైతులకు అన్ని రకాల రుణాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు గతంలో తీసుకున్న పెండింగ్ బకాయిలు తిరిగి చెల్లించేందుకు డైరెక్టర్లు తోడ్పాటు అందించి సొసైటీ మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. వాతావరణ మార్పులు కారణంగా శనగ, కొనుగోళ్లు, నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్‌లు భూమారెడ్డి, లక్ష్మి నర్సింహ, అశోక్ రెడ్డి, సిబ్బంది, పలువురు డైరెక్టర్లు ఉన్నారు.

వీసీకి కృతజ్ఞతలు తెలిపిన బోధనేతర ఉద్యోగులు

నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సోమవారం వీసీ వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బోధనేతర సిబ్బందికి 30 శాతం పీఆర్సీని అమలు చేసినందుకు రెండో విడత బకాయిలను చెల్లించినందుకు ఆర్జీయూకేటీ బోధనేతర ఉద్యోగుల సంఘం సభ్యులు వీసీ వెంకటరమణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్యాంబాబు, వైస్ ప్రెసిడెంట్ అరుణ జ్యోతి, ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి, సభ్యులు రవివర్మ, హరికృష్ణ, మోహన్ బాబు, బద్రి నారాయణ పాల్గొన్నారు.

మొల్లమాంబ విగ్రహావిష్కరణ కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-కడెం

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో శ్రీ కుమ్మర మొల్లమాంబ విగ్రహావిష్కరణ మహోత్సవం ఏప్రిల్ 2వ తేదీ నిర్మల్ జిల్లా కేంద్రంలోని మొల్లమాంబ సర్కిల్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగ నిర్వహించనున్నట్లు కుమ్మర సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి గంగాధర్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో జిల్లా మండల నాయకులతో కలిసి మొల్లమాంబ విగ్రహావిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 2వ తేదీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిచే ఆవిష్కరించే మొల్లమాంబ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లా కుమ్మర కులస్తులు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కానూరి సతీష్, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సురేష్ కుమార్, జిల్లా కోశాధికారి తోడిశెట్టి శంకర్, రాష్ట్ర కుమ్మర సంఘం ఉపాధ్యక్షులు కొత్తపెల్లి బుచ్చన్న, కడెం మండల అధ్యక్షులు సిరికొండ రాములు, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రమేష్, కోశాధికారి నారాయణ, కుమ్మర నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

నేడు జామడ ఆశ్రమ పాఠశాలలో గోల్డెన్ జూబ్లీ

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని జామడ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం సాయంత్రం గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ నెహ్రూ పేర్కొన్నారు. పాఠశాల ప్రారంభమై నేటికి 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల 50వ వార్షికోత్సవం గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి, డీడీ దిలీప్ కుమార్ పాల్గొంటున్నట్లు తెలిపారు.

నేడు బోథ్‌కు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-సిరికొండ

శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి మంగళవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు రానున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి విన్నవించగా, సిరి సంపదల సొసైటీ ద్వారా శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు వస్తున్నారని రైతులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

అడెల్లి మహాపోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-సారంగాపూర్

అడెల్లి మహా పోచమ్మ ఆలయాన్ని యాదాద్రి, బాసర అలయల్లా అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం అడెల్లి పోచమ్మ ఆలయ గర్భాలయ పునర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆలయానికి వచ్చిన మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బాలాలయంలోని పోచమ్మ తల్లిని మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అడెల్లి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ ప్రాంతవాసిగా ఆలయాలను అభివృద్ధి చేసే అవకాశం వచ్చిందన్నారు. ఆలయ పరిసరాల్లో ఇప్పటికే పనులు చేపట్టగా, రూ.15 కోట్లతో ప్రస్తుతం ఉన్న గర్భాలయాన్ని కృష్ణశిలలతో అత్యద్భుతంగా నిర్మిస్తామని అన్నారు. అడెల్లి ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింతగా విస్తరించాలన్న ఉద్దేశంతో మహాపోచమ్మ ఆలయ రూపురేఖలను పూర్తిగా మార్చేందుకు నిర్ణయించామని అన్నారు. దీని కోసం రూ.6 కోట్ల 60 లక్షలను మంజూరు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన సదుపాయాలను కల్పించడంతో పాటు అన్ని హంగులతో ఆలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మిస్తామని అన్నారు. యాదాద్రి తరహాలోనే పూర్తిగా కృష్ణ శిలలతో నిర్మించేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని అన్నారు. గర్భాలయంలోని అమ్మవారి విగ్రహం మినహా దేవాలయాన్ని పూర్తిగా ఆధునీకరించనున్న మని అన్నారు. దాదాపు రూ.6.60 కోట్లతో గర్భగుడి అర్ధమండపం పనులను చేపట్టనున్నారు. మరో రూ.కోటితో రాజగోపురం, రూ.60లక్షలతో ఆలయంలో పలు పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఆలయం పునర్ నిర్మాణం పూర్తయ్యే వరకు భక్తుల బాలాలయంలో అమ్మవారిని దర్శించుకోవాలని అన్నారు. అందుకు అనుకూలంగా బాలలయంలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, కాంట్రాక్టర్ లక్కడి జగన్ మోహన్‌రెడ్డి, దేవాదాయ శాఖ ఇంజనీర్స్ విభాగం డీఈ ప్రభాకర్, ఏఈ రామారావు, ఆలయ చైర్మెన్ ఐయిటి చందు, గ్రామ సర్పంచ్ సముద్రాల సుచరిత, రైతుబంధు జిల్లా అధ్యక్షులు వెంకట్ రామ్‌రెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ నారాయణరెడ్డి, మనిక్‌రెడ్డి, మాజీ ఆలయ చైర్మెన్లు శ్రీనివాస్‌రెడ్డి, మాధవ్‌రావు, లక్ష్మీ నారాయణ, రాజేశ్వర్, ఎఎంసీ మాజీ చైర్మెన్లు రవీందర్‌రెడ్డి, రాజ్ మహమ్మద్, ధర్మకర్తలు ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

దళిత రైతు భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-నిర్మల్

లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన దళిత రైతు కొబ్బానోల్ల గంగన్నకు చెందిన ఐదు ఎకరాల పట్టా భూమిని కబ్జా చేసిన అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ రమణారెడ్డి, వీడీసీ వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట బాధిత కుటుంబంతో కలిసి నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామంలో వీడీసీల పెత్తనం, అగ్రకులాల ఆధిపత్యం ఏ విధంగా కొనసాగుతుందని అనడానికి ఈ సంఘటనే ఉదాహరణ అన్నారు. 5 ఎకరాలు పట్టా కలిగిన దళిత రైతుకు చెందిన భూమిని వీడీసీ సభ్యులు కబ్జా చేసి వీడీసీ భవనం నిర్మించారని అన్నారు. లోకేశ్వరం మండల తహసీల్దార్, ఎస్సైలు విడీసీ దగ్గర డబ్బులు తీసుకొని దళిత రైతుకు అన్యాయం చేశారని అన్నారు. కేసులు పెడితే ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అంతే కాకుండా దళితుడి భూమిని ఆక్రమిస్తే వీడీసీ వాళ్లకు సెక్యూరిటీగా వెళ్లారని అన్నారు. భూమిని దళిత రైతుకు ఇచ్చేంతవరకు ఈ దీక్ష కొనసాగుతుందని తెలియజేశారు. ఇప్పటికైన కలెక్టర్ జోక్యం చేసుకొని కనకాపూర్ గ్రామ రైతు భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఆ భూమిని సందర్శించాలని అన్నారు. లేనిపక్షంలో నిరవధిక దీక్షలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్, సీపీఐ(ఎం) నిర్మల్ డివిజన్ కార్యదర్శి బొమ్మెన సురేష్, అల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఫసిఉద్దీన్, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు లలిత, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తుకారాం, కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ డి.పోశెట్టి, బాధిత దళిత రైతు కొబ్బనోళ్ల గంగన్న, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చేయని పనులు.. చేసినట్టు..

- ఉపాధి హామీ ప్రజావేదికలో బయట పడ్డ అక్రమాలు



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

ఉపాదిహామీ సామాజిక తనిఖీల్లో అక్రమాలు బయటపడ్డాయి. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఉపాదిహామి సామాజిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సర్పంచ్‌లు, టీఏలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు అవినీతి అక్రమాలకు పాల్పడ్డట్టు వెలుగులోకి వచ్చాయి. చేయనిపనులకు చేసినట్టుగా మాస్టర్లలో పేర్లను నమోదు చేసి బిల్లులను కాజేసిట్లు తనిఖీ బృందం నిర్ధారించింది. తాము చేసిన అవినీతి పనులు బయట పడ్తున్న క్రమంలో సామాజిక తనిఖీ బృందం చదివి వినిపించ కుండా పలుమార్లు సర్పంచ్‌లు అడ్డుతగిలే ప్రయత్నం చేశారు. స్థానికంగా లేనివారి పేర్లపై కూలీ చేసినట్టు నమోదు చేసి డబ్బులు కాజేసినట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క కూలీ నుంచి రూ.100 అక్రమంగా వసూలు చేశారు. చనిపోయినవారి పేర్లు, అంగన్‌వాడీ ఆయాల పేర్లమీద బిల్లులు కాజేశారు. రైతుల పొలాల్లో పనిచేయించకున్నా చేసినట్లుగా నమోదు చేశారు. మండలంలోని ప్రతీ గ్రామ పంచాయతీలో చేసిన ఉపాదిపనుల్లో అవకతవకలు జరిగినట్లు ప్రజావేదికలో తేటతెల్లమయింది. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విజయలక్ష్మీ, ఎస్ఎంటి దత్తు, హెచ్ఆర్ సుధాకర్, ఎంపీపీ మోయిద్, ఎంపీడీఓ మల్లేశం, ఎస్సార్పీలు మహేశ్, రాఘవ ఉన్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

నవతెలంగాణ-ముథోల్

ప్రతి గ్రామంలో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి స్వచ్ఛమైన వాతావరణం కల్పించాలని డీఎల్పీఓ శివకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని రైతు వేదికలో సోమవారం బాసర-ముథోల్ మండలాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు వీఓఏలు అంగన్వాడి సూపర్వైజర్లకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామం పరిశుభ్రమైన వాతావరణం ఉండేటట్లు చూడాలన్నారు .ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌లు గట్టుపల్లి నవీన్, గంగాధర్ క్లుప్తంగా వివరించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్తను వేరువేరుగా ఉండేటట్లు చూడాలన్నారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశాలకు రెండు మండలాల్లోని 90 శాతం వరకు సర్పంచులు ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు నాగనాథ్, సురేష్ బాబు, ఎంపీవో అమీర్‌ఖాన్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఏపీవోలు పాల్గొన్నారు.

రైతు రాజ్యానికి కార్యకర్తలు సిద్ధం కావాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వం 9ఏండ్లలో చేసిన అభివృద్ధిని 60 ఏళ్ల పాలించిన కాంగ్రెస్, బీజేపి ప్రభుత్వాలు ఎందుకు చేయలేకపోయాయని ఆదిలాబాద్ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ అన్నారు. యాపల్‌గూడలో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల ప్రచారంతో సహా కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రజలకు తెలియచెప్పాలని సూచించారు. అదేవిధంగా పలు అంశాలపై నేతలు, కార్యకర్తలతో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తున్న రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్‌తో పాటు త్వరలో అమలు చేయనున్న గృహలక్ష్మి పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో బీజేపీ ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ వాటిని కేంద్ర ప్రభుత్వం విస్మరించిన విధానాన్ని సైతం వివరించాలని పేర్కొన్నారు. సమావేశంలో డీసీసీబీ చెర్మన్ అడ్డి భోజారెడ్డి. ఎంపీపీ గంద్రత్ రమేష్, డైరెక్టర్ పరమేశ్వర్, ఆత్మ చైర్మన్ జిట్ట రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ బొమ్మకంటి రమేష్, బీఆర్ఎస్ నాయకులు మెట్టు ప్రహ్లాద్, కుమ్ర రాజు, సెవ్వ జగదీష్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఆరిఫ్, రమణ, గంగయ్య, సర్పంచ్ పెందూర్ గంగారాం పాల్గొన్నారు.

అనవసర రాద్ధాంతం చేయొద్దు



ఆదిలాబాద్ అర్బన్ : తమను అడ్డుపెట్టుకొని కొన్ని రాజకీయ పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు వాపోయారు. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్మికులు నగేష్, శంకర్, రాకేష్, లక్ష్మి ఉశన్న మాట్లాడుతూ తాము పీఆర్సీ, పీఎఫ్ గురించి అధికారులను కలిసి చర్చించేందుకు వెళితే కొన్ని రాజకీయ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు తమను అడ్డుపెట్టుకొని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. కార్మికులందరు కలిసి మున్సిపల్ కమీషనర్‌తో పలు అంశాలపై చర్చించేందుకే వెళ్లామని అన్నారు. తమకు రావాల్సిన పీఆర్సీ, పీఎఫ్, వారాంతపు సెలవులు, ఎరియర్స్ వంటి అంశాలపై మున్సిపల్ చైర్మెన్‌తో పాటు కమిషనర్‌ను కలిశామని వారు స్పష్టమైన హామీలు ఇవ్వడంతోనే తిరిగి విధుల్లోకి చేరినట్లు తెలిపారు. తాము ఎటువంటి సమ్మెలు, ధర్నాలు చేయలేదని రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రెండు సార్లు మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెరిగాయని తెలిపారు. ప్రస్తుతం తమకు రూ. 15వేల 600 వేతనం అందుతోందని వివరించారు.

క్రీడలతోనే మానసికోల్లాసం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతోనే శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం పెంపొందుతుందని ఆశ్రమోన్నత పాఠశాల బాలికలు మామిడిగూడ ప్రధానోపాధ్యాయులు అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని మామిడిగూడలోని ఏహెచ్ఎస్(బాలికల) పాఠశాలలో కాంప్లెక్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో కాంప్లెక్స్ పరిధిలోని 22 పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్, నిమ్మకాయ, జిలేబి ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెల 31న ఉట్నూర్‌లోని ఐటీడీఏలో నిర్వహించనున్న కాంప్లెక్స్ డే వేడుకల్లో గెలుపొందిన విద్యార్థులకు ఐటీడీఏ పీఓ, డీటీడబ్ల్యూఓ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇస్తారి, రాంజి, స్వామిదాస్, ఎస్సీఆర్పీ నగేష్ పీడీ బానోత్ గోపాల్, మధుసూదన్, ప్రహ్లాద్, సురేష్, అశోక్ పాల్గొన్నారు.

పండగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి



నవతెలంగాణ-నిర్మల్

పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలతో పాటు ఆయా గ్రామాల్లో మైనార్టీలు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతిరోజు తాగునీరు, పరిశుభ్రత, విద్యుత్ సరఫరా, మసీదుల వద్ద పారిశుద్ధ నిర్వహణను ప్రతి రోజు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్ పట్టణంలో కొత్తగా రంజాన్ ప్రార్ధనలు నిర్వహించేందుకు ఈద్గా స్థలాన్ని కేటాయించి, నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వీటిని రంజాన్ నాటికి పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వం రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, మైనార్టీలకు రంజాన్ గిఫ్ట్ లను అందజేస్తుందని తెలిపారు. రంజాన్ మాసంలో ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్ లైన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ మాసానికి శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ఎలాంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఎస్పీ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో మైనారిటీల షాపింగ్ కోసం ప్రత్యేక సమయాలు కేటాయించడం జరిగిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినించుకోవాలన్నారు. ఎలాంటి పుకార్లను నమ్మవద్దని, కొత్తవారు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, నిర్మల్, ఖానాపూర్, భైంసా మున్సిపల్ చైర్మన్లు ఈశ్వర్, రాజేందర్, జాబీర్ అహ్మద్, అధికారులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దు

తపస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దని రిమ్స్ మానసిక వైద్యులు ఓంప్రకాష్ అన్నారు. సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో పట్టణంలోని గెజిటెడ్ నెంబర్ వన్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో అనవసర ఒత్తిడి, ఆందోళనకు గురి కావద్దన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో పరీక్షలు రాయాలని అన్నారు. మానసిక ప్రశాంతత, చదివిన విషయాలు గుర్తు ఉండటం కోసం యోగా ధ్యానం చేయాలని అన్నారు. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు వహించి, పదో తరగతి పరీక్షలలో విజయం సాధించాలని సూచించారు. అనంతరం తపస్ అదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన విజయం సాధించాలంటే అనే పోస్టర్‌ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం నీలాదేవి, తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సునీల్ చవాన్, వల్లభోజు గోపికృష్ణ, తపస్ జిల్లా ఉపాధ్యక్షులు మెట్‌పల్లి గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు ప్రశాంత్ పాటిల్ పాల్గొన్నారు.

625 మంది విద్యార్థులు గైర్హాజరు

ఆదిలాబాద్‌టౌన్: ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. సెకండ్ ఇయర్ (ఫిజిక్స్, ఎకనామిక్స్) పరీక్షకు 625 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ తెలిపారు. మొత్తం 9,526 మందికి గాను 8,901 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలను డీఐఈఓతో పాటు పలువురు అధికారులు సందర్శించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.

పుస్తక పఠనాసక్తిని పెంపొందించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థుల్లో పుస్తక పఠన సామర్థ్యాలు పెంచేలా పాఠశాలలో ప్రత్యేక ప్రణాళికలను అమలు చేయాలని జిల్లా విద్యాధికారి ప్రణీత అన్నారు. ఆదిలాబాద్ డైట్ కళాశాలలో సోమవారం రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎంఈఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు పఠనాసక్తి పెంపొందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల్లో ప్రతిరోజు ఒక క్లాస్ పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారి కంటె నర్సయ్య పాల్గొన్నారు.